మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

భారత దేశ ఔన్నత్యాన్ని చాటుదాం..!

●వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్‌భాష

వజ్రోత్సవ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్

పెబ్బేరు,ఆగష్టు 13 ప్రభాతవార్త: భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెబుదామని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం పెబ్బేరు పురపాలక కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో దేశ స్వతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంట జాతీయ జెండాను పెట్టుకున్నారు. అన్ని గ్రామాలలో సర్పంచులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. పెబ్బేరు పురపాలక కేంద్రంలో నిర్వహించిన భారీ ర్యాలీలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం వజ్రోత్సవ కార్యక్రమాలను ఆర్భాటంగా నిర్వహిస్తుందన్నారు. ప్రజలందరు కుల మతాలకు అతీతంగా వజ్రోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందిచదగ్గ విషయమన్నారు. ప్రజలంతా ఐక్యంగా ఉన్నప్పుడే ఏదైన సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో పురపాలక చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, వైస్ చైర్మెన్ కర్రి స్వామి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్ జాన్‌కృపాకర్, మార్కెట్ చైర్‌పర్సన్ శ్యామల మన్యం, జడ్పీటీసీ పెద్దింటి పద్మ వెంకటేష్, తో పాటు ప్రజాప్రతినిధులు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

●గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

ర్యాలీలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ క్రాంతి

గద్వాల, ఆగస్టు 13 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, జాయింట్ కలెక్టర్ కె.శ్రీహర్ష, డిఎస్పీ ఎన్‌సిహెచ్ రంగస్వామి, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకిరాంసాగర్‌లు కలిసి జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో బైక్‌లపై జెండాలతో పోలీస్ సిబ్బంది ర్యాలీలో పాల్గొనగా పట్టణంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల నుండి తరలివచ్చిన విద్యార్థులు భారీ సంఖ్యలో ఫ్రీడం ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలో తేరుమైదానం నుండి బయలుదేరిన ర్యాలీ సుంకులమ్మమెట్టు, న్యూస్ బస్టాండ్, కృష్ణవేణిచౌక్, రాజీవ్ మార్గ్ మీదుగా ప్రయాణించిన తిరిగి తేరుమైదానానికి చేరుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులు, సిబ్బంది, ఇతర శాఖల అధికారులు జాతీయ జెండాలను చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు. వందేమాతరం భారత్ మాతాకి జై, జైహింద్ అంటూ నినాదాలు చేసుకుంటూ విజయవంతంగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో స్వతంత్ర సమరయోధులు పోరాడితే మనకు స్వతంత్రం వచ్చిందని తద్వారా మనం ఇప్పుడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని, అందుకు మనం వారిని స్మరిస్తూ 75 సంవత్సరాల స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని, మనమందరం వారు చూపిన దారిలో నడిచి దేశాభివృద్ధికి, దేశ ప్రగతికి ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. నేటి బాలలే రేపటి సిటిజన్స్ కావున విద్యార్థులు అందరు బాగా చదువుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ప్రతి విద్యార్థికి ఒక డ్రీమ్ ఉండాలని, అందరు కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరి దేశానికి పేరు తేవాలని అన్నారు. ఈ రోజు నిర్వహించిన ఫ్రీడం ర్యాలీకి పట్టణంలోని అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల చిన్నారులు సమర యోధుల వేషధారణలో వచ్చి, జాతీయ జెండాలను చేతపట్టి ర్యాలీలో పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేసినందుకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ బి. రాములునాయక్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఈ రోజు పట్టణంలో అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసినందుకు పోలీస్‌శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది వీరులు చేసిన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని నవశకం వైపు భారతదేశాన్ని నడిపించడంలో విద్యార్థులు, యువతను, ప్రజలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యంతో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానియేల్, డీఈఓ సిరాజుద్దిన్, ఇంటర్మీడియట్ విద్యాధికారి సుందర్‌రాజు, గద్వాల సిఐ చంద్రశేఖర్, పట్టణ ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి, ఆర్ఐ నాగేష్, పోలీస్ సిబ్బంది, వివిధ డిపార్టుమెంట్ అధికారులు, స్వచ్ఛంద సంఘాలు, స్కూల్ విద్యార్థులు, యువత, ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుందాం!

●నారాయణపేట జిల్లా కలెక్టర్ హరిచందన

ఫ్రీడం ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్

నారాయణపేట,ఆగస్టు 13 ప్రభాతవార్త: భారత స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం నారాయణపేట పట్టణ కేంద్రంలో చేపట్టిన ఫ్రీడం ర్యాలీని కలెక్టర్ హరిచందన, జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభించారు. ఎస్పీ కార్యాలయం ముందు నుండి వీర్ సవార్కర్ చౌరస్తా నుండి మిని స్టేడియం వరకు ఫ్రీడం ర్యాలీ నిర్వహించి మిని స్టేడియంలో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న వజ్రోత్సవాలు ప్రతి భారతీయుడికి పండగ లాంటివని పేర్కొన్నారు. ఈ దేశం మనది ఈ దేశం కోసం మేమంతా ఏకమవుతాం అని ఫ్రీడం ర్యాలీని విజయవంతం చేయడం ద్వారా చాటి చెప్పారని పౌరుల స్ఫూర్తిని కలెక్టర్ కొనియాడారు. త్యాగధనుల పోరాటాలతో మనమంతా స్వేచ్ఛ స్వతంత్రాలు అనుభవిస్తున్నామని వారి ఆశయాలకు అనుగుణంగా దేశ ప్రగతికి ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. అనంతరం త్రివర్ణ పతాక రంగులతో కూడిన బెలూన్లను గాలిలోకి వదిలారు. ఫ్రీడంర్యాలీలో పాల్గొన్నవారిలోఅదనపు కలెక్టర్ పద్మజారాణి, డీఎస్పీ సత్యనారాయణ, ఆర్డీఓ రాంచందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

-ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, ఆగస్టు13, ప్రభాతవార్త: పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన జీ.నితీష్‌కు మంజూరైన రూ.36వేలు, యాదయ్యకు మంజూరైన రూ.55వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

స్వతంత్ర ఫలాలు అందరికి అందాలి

●దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా వజ్రోత్సవాలు
●అసమానతలు లేని సమాజం ఏర్పడాలి
●రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 13 ప్రభాతవార్త: దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ మైదానం నుండి ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన అతిపెద్ద ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు ర్యాలీకి హాజరైన వారినుద్దేశించి మంత్రి మాట్లాడుతూ మహాత్మాగాంధి, అల్లూరి సీతారామ రాజు, భగత్‌సింగ్ వంటి ఎంతో మంది దేశభక్తులు, స్వాతంత్ర సమరయోధులు వారి ప్రాణా లను అర్పించి తెల్లదొరలను దేశంనుండి తరిమికొట్టి స్వాతంత్రాన్ని తీసుకువచ్చారని అన్నా రు. సమా జంలో ఉన్న అసమానతలు పోవాలని, మానవత్వంతో ప్రతి ఒక్కరు ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధిలో ముందుకు పోవాలని, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలని, అసనమానత్వం పోవాలని, అభివృద్ధిలో యువత ముఖ్యపాత్ర పోషించాలని కోరారు. స్వతంత్ర ఫలాలు అందరికి సమానంగా దక్కాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశం అన్ని రంగాలలో అగ్రభాగాన ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు తన స్వార్థం కోసం కాకుండా ఇతరుల బాగుకోసం కృషి చేయాలని, ప్రతి ఒక్కరికి విద్య, ఉద్యోగం, ఉపాధి, ఆరోగ్యం అందిన నాడే మనం నిజమైన అభివృద్ధిని సాధించిన వారమవుతామని మంత్రి అన్నా రు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, జిల్లా ఎస్పీ ఆర్.వెంకటేశ్వర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతా రామారావు, మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

స్వతంత్ర వజ్రోత్సవ ర్యాలీకి భారీగా జనం: స్వతంత్ర వజ్రోత్సవ ర్యాలీకి భారీ స్పందన వచ్చింది. సుమారు పదివేల మంది యువత, విద్యార్థులు, ఎన్‌సిసి, స్కౌట్స్,గైడ్స్,మహిళలు,ఉపాధ్యాయులు,రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, పెద్దఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.సుమారు రెండుకిలో మీటర్ల మేర నిర్వహించిన ఈర్యాలీలో పాఠశాల విద్యార్థులు ప్రతి ఒక్కరు జెండాలు, త్రివర్ణ పతాక బెలూన్లు,ప్లే కార్డులుచేతపట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు.

భారత స్వాతంత్ర స్ఫూర్తిని చాటేలా వజ్రోత్సవ కార్యక్రమాలు

▸▸జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పెద్దపల్లి పద్మావతి
▸▸విజయోత్సవంగా స్వతంత్ర భారత 75వ వజ్రోత్సవ ర్యాలీ
▸▸తరలివచ్చిన విద్యార్థులు, యువతీ, యువకులు, మహిళలు
▸▸నినాదాలతో మారుమోగిన కందనూర్ పురవీధులు

ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 13 ప్రభాతవార్త: భారత స్వతంత్ర వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో 7500ల మంది విద్యార్థులు, 3500ల మంది యువత మహిళా సంఘాలు ఉద్యోగులతో భారీ స్థాయిలో ర్యాలీ ఘనంగా జరిగింది. నాగర్‌కర్నూల్ పట్టణంలో నిర్వహించిన వజ్రోత్సవ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ పద్దపల్లి పద్మావతి, జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్, ఎస్పీ కె. మనోహర్, స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కల్పన, అదనపు కలెక్టర్లు మనుచౌదరి, మోతిలాల్, అన్నిశాఖల జిల్లా అధికారులు, యువత, మహిళలు, ఉద్యోగులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల స్టేడియం నుంచి ప్రారంభమైన ర్యాలీ కేసరి సముద్రం ట్యాంక్ బండ్ వరకు చేరుకుంది. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పెద్దపల్లి పద్మావతి, జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్, ఎస్పీ మనోహర్,ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిలు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. వేలాదిమంది విద్యార్థులు, యువతీ, యువకులు, మహిళలు, ఉద్యోగులు ర్యాలీలో పాల్గొన్నారు. పాఠశాల గ్రౌండ్ నుండి కేసరి సముద్రం ట్యాంక్ బండ్ వరకు ర్యాలీ జరిగింది. నాగర్‌కర్నూల్ పట్టణ పురవీధుల గుండా విద్యార్థులు త్రివర్ణ పతాకాన్ని చేతబూని మేరా భారత్ మహాన్, జై జవాన్, జై కిసాన్, భారత్ మాతాకి జై అంటూ నినాదాలతో మారుమోగిన కేసరి సముద్రం ట్యాంక్ బండ్ పరిసరాల ప్రాంతంలో త్రివర్ణ పతాకాలతో తేజరిల్లే తిరంగా కేసరి సముద్రం ట్యాంక్ బండ్లు మెరిసేలా దృశ్యాలు కనువిందు చేశాయి. ట్యాంక్ బండ్‌పై బెలూన్లను ఎగురవేశారు. ఈసందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పెద్దపల్లి పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు 75వ భారత స్వాతంత్ర స్ఫూర్తిని కనబడేలా ప్రతి ఒక్కరు పాటుపడాలని, జిల్లాలో వజ్రోత్సవ ర్యాలీ ఘనంగా జరిగిందని రాబోయే వారం రోజుల కార్యక్రమాల్లోనూ ఇదే స్ఫూర్తిని కనబర్చాలని ఆమె కోరారు. ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో అధిక సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో 16వ తేదీన నిర్వహించే సామూహిక జాతీయ గీతాలాపనలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 14 రోజులపాటు స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్‌లో నిర్వహించే ప్రతి కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని కొంతమంది కుట్రలను తిప్పికొట్టి సమైక్య స్ఫూర్తిని చాటాలని ఆయన అన్నారు. విద్యార్థుల్లో ఉత్సాహం నింపేలా కలెక్టర్, ఎమ్మెల్యే ఫొటోలు దిగారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, విద్యార్థులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఉద్యోగులు, యువతీ, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

●ఎంపీ రాములు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రాములు

కల్వకుర్తి, ఆగస్టు 13, ప్రభాతవార్త: మాతృదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ళు గడుస్తున్న సందర్భంగా దేశ, రాష్ట్ర గ్రామాల్లో సైతం వజ్రోత్సవాల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 22వ తేదీ వరకు వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగానే శనివారం ఉదయం రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, విద్యాశాఖతో పాటు పలు శాఖల అధికారులు, కళాశాల, పాఠశాల విద్యార్థుల సమన్వయంతో ఎంపీ రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్, డీఎస్పీ గిరిబాబు, సీఐ సైదులు, ఆర్డీఓ రాజేష్‌కుమార్, తహసీల్దార్ రాంరెడ్డి, పీఎన్ఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్‌లు కలిసి ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి పట్టణంలోని పురవీధుల గుండా ఫ్రీడం రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఎన్నో పోరాటల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్య దినోత్సవం ప్రజల మధ్యలో వజ్రోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో అదృష్టమని వారు పేర్కొన్నారు. అనాటి అమరులు చేసిన ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. దేశానికి స్వాతంత్రం తీసుకొని రావడానికి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని బ్రిటిష్ పాలకులు పెడుతున్న హింసలను భరిస్తూ నా దేశానికి స్వాతంత్రమే ముఖ్యమని ఆలోచించి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమ బాట పట్టి ప్రాణ త్యాగం చేసినవారు పేర్కొన్నారు. ఈ వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించి పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

దేశాన్ని అభివృద్ధి చేసిన పార్టీ కాంగ్రెస్

◆ కాంగ్రెస్‌తోనే దేశానికి స్వాతంత్రం
◆ దేశ చరిత్రను వక్రీకరిస్తూ కుట్రలు చేస్తున్న బిజెపి
◆ దోచుకోవడానికి టిఆర్ఎస్.. దాచుకోవడానికి బిజెపి
◆ భారతదేశ మనుగడ కాంగ్రెస్‌తోనే
◆ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జి. మధుసూదన్‌రెడ్డి

చిన్నచింతకుంట,ఆగస్టు 13 ప్రభాతవార్త: స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో నామరూపాల్లేని బిజెపి దేశ స్వాతంత్రం కోసం పోరాడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరును వాడుకుంటూ దేశ చరిత్రను వక్రీకరించే కుట్రలు బిజెపి చేస్తుందని దేవరకద్ర నియోజకవర్గ నాయకులు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జి. మధుసూదన్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు వజ్రోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పర్దీపురం, నెల్లికొండి, సీతారాంపేట, దమగ్నాపురం, పెద్దవడ్డెమాన్, చిన్నవడ్డెమాన్, ఎదులాపురం గ్రామాల మీదుగా మండల కేంద్రం వరకు ఆజాద్‌కా గౌరవ పాద యాత్రలో టిపిసిసి రాష్ట్ర కార్య దర్శి మధుసూదన్‌రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొండప్రశాంత్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ స్ఫూర్తిని విరుద్ధంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని, వ్యవస్థలన్నింటిని కబళించి దేశ ద్రోహులను చేరదీసి ఈడి దర్యాప్తు వ్యవస్థలను గిట్టని రాజకీయ పార్టీ నాయకులపై ప్రయోగిస్తున్నారని బిజెపిపై దుయ్యబట్టారు. తెలంగాణలో దోచుకోవడానికి టిఆర్ఎస్ పార్టీ దాచుకోవడానికి బిజెపిపార్టీ ఉందని అవినీతి అక్రమాలపై ప్రశ్నించిన వారిని జైల్లో పెట్టాలని కుట్రలు చేస్తుందని 1885 నుండి 1947 వరకు జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా తదితర ఉద్యమాలను నడిపి బ్రిటిష్ పాలకులను పారద్రోలి దేశానికికాంగ్రెస్ స్వాతంత్ర్యం తీసుకువచ్చిందని అన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటినుండి 2014 వరకు దేశంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామని దేశంలో ప్రాజెక్టులు కట్టిన చరిత్ర కాంగ్రెస్‌ది అని భారత దేశ మనగడ కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమని తెలిపారు. తెలంగాణలో ఉప ఎన్నికలు జరుగుతున్న మునుగోడు కాంగ్రెస్ కంచుకోట అని అక్కడ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మహ్మద్ సాత్విక్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, డిసిసి కాంగ్రెస్ కమిటి నాయకులు ఎన్. లక్ష్మినారాయణ, మహబూబ్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కో ఆప్షన్ మహమూద్, వడ్డెమాన్ ఎంపిటిసి స్వప్న శివకుమార్, నెల్లికొండి గ్రామ సర్పంచ్ వెంకటేష్, మండల యూత్ అధ్యక్షుడు వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌరవ పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికే ఆదర్శం

-కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, ఆగస్టు13, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణ పరిధిలో 10,19, 21 వార్డుల్లో శనివారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం స్థానిక ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లతో కలిసి నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ దశాబ్దాల వలస పాలకుల నిర్లక్ష్యం వల్ల అన్ని రంగాల్లో నిరాధరణకు గురైందని, తెలంగాణ చరిత్ర చూస్తే కేసీఆర్ పాలనకు ముందు కేసీఆర్ పాలనకు తర్వాత అని చెప్పుకోవాల్సి వస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధి ప్రధాత సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో చరిత్ర స్వర్ణలిచతమని ఆయన పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ 10వ వార్డులో జనరల్ ఫండ్ ద్వారా రూ.10 లక్షలు, 21వ వార్డులో జనరల్ ఫండ్ ద్వారా రూ.10లక్షలు, 19వ వార్డులో 14వ ఫైనాన్స్ నిధుల ద్వారా రూ.10లక్షలతో పనులు చేస్తున్నామని తెలిపారు. పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలను కౌన్సిలర్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్లు బాలునాయక్, సూర్యప్రకాష్‌రావు, షాహీన్ తాహేర్‌అలీ, సైదులుగౌడ్, ఏజాస్, కోఆప్షన్ సభ్యులు మనోహర్‌రెడ్డి,నాయకులు బావండ్ల మదు, విజయ్‌గౌడ్, గోవర్ధన్, ఖాదర్, దుర్గయ్య,చిన్నరాంరెడ్డి, జమ్ముల శ్రీకాంత్,కాలనీ వాసులు ఉన్నారు.

ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్ఞాపక శక్తిని పెంచుకునే మార్గాలపై విద్యార్థులకు శిక్షణ

పెద్దమందడి,ఆగష్టు 13 ప్రభాతవార్త: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనిగిళ్లలో శనివారం జ్ఞాపకశక్తిని పెంచుకుననే మార్గాల గురించి ఇంపాక్ట్ ఫ్రౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ రాములు 8,9,10వ తరగతుల విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో సబ్జెక్టులోని కీలఅంశాల

ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ సంబరాలు

◆ముమ్మరంగా ర్యాలీలు, త్రివర్ణపతాక ప్రదర్శనలు

నడిగడ్డ, ఆగస్టు 13 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశానుసారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ సూచనల మేరకు 2వ వార్డు కౌన్సిలర్ లక్ష్మినరసమ్మ, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సాయిశ్యాంసుందర్‌రెడ్డి, వార్డు ప్రజల భాగస్వామ్యంతో వజ్రోత్సవ ర్యాలీ పెద్ద ఎత్తున శనివారం ఉదయం నిర్వహించారు. పట్టణ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాయిశ్యాంరెడ్డి ఆధ్వర్యంలో రెండో వార్డు యువతతో ర్యాలీ, ఇంటింటి జాతీయ జెండాల పంపకం కార్యక్రమం నిర్వహించారు. స్వతంత్ర భారత 75వ వజ్రోత్సవాలను పురస్కరించుకుని గద్వాల పట్టణంలోని రెండవ వార్డులో కౌన్సిలర్ లక్ష్మినర్సమ్మ, వార్డు సభ్యులు, యువత, పెద్దలు అందరి భాగస్వామ్యంతో రెండోవార్డు నుండి వైఎస్సార్ చౌరస్తా మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించి, ఇంటింటికి జెండాలను పంచుతూ బీరెల్లి చౌరస్తాగా బాణా సంచా కాల్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మినర్సమ్మ మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని, వేడుకలను పురస్కరించుకుని ప్రతిఇంటిపై మనజాతీయ జెండానుఎగురవేయాలని సూచించారు. పాల్గొన్న యువతకు వార్డు పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

డికె బంగ్లాపై జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్ర నాయకుడు జికెఆర్..

దేశ స్వాతంత్ర ఆజాది కా అమృత్ మహోత్సవాల సందర్భంగా పార్టీ నిర్వహిస్తున్న హర్‌ఘర్ తిరంగాలో భాగంగా శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో డికె బంగ్లాలో జాతీయ జెండాను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం క్రిష్ణారెడ్డి ఎగురవేశారు. పట్టణ అధ్యక్షుడు బండ్ల వెంకటరాములు, గద్వాల మండలఅధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,పాండు, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇటిక్యాల, ఆగస్టు 13 ప్రభాతవార్త: భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వాతంత్ర వజ్రోత్సవాల ఉత్సవ వేడుకల సందర్భంగా శనివారం ఇటిక్యాల మండల కేంద్రంలో ఎంపిడిఓ రాఘవ, తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపిఓ భాస్కర్, ఎస్సై గోకారి, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐలు సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి జాతీయ జెండాలను చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. అలాగే ఎర్రవల్లి చౌరస్తాలో సిఐ సూర్యనాయక్, ఎస్సైలు వెంకటస్వామి, గోకారిల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలు, కార్లకు జాతీయ జెండాలను కట్టుకుని రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఏకశిల పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలను చేతబట్టి ఉపాధ్యాయులు, సర్పంచ్ రవిలు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. బుడ్డారెడ్డిపల్లి గ్రామంలో ఏఈఓ భరత్‌సింహ, సర్పంచ్ ఎర్రన్నల ఆధ్వర్యంలో ఎడ్లబండి, ట్రాక్టర్‌లకు జాతీయ జెండాలను కట్టుకుని ర్యాలీ నిర్వహించారు.

ఉప్పునుంతల, ఆగస్టు13 ప్రభాతవార్త: 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలో అన్ని గ్రామాలలో జాతీయ జెండాలు పట్టుకుని ఫ్రీడం ర్యాలీలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో తహసిల్దార్ శైలేంద్రకుమార్, ఎంపిడిఓ విజయభాస్కర్, ఎస్సై శేఖర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఫ్రీడం ర్యాలీలు నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి గ్రామంలో ప్రధాన వీధుల గుండా హైస్కూల్ వరకు జాతీయజెండా పట్టుకుని నినాదాలు చేసుకుంటూ ర్యాలీలు చేపట్టారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వారితోపాటు హైస్కూల్ హెచ్ఎంలు లక్ష్మారావు, చంద్రశేఖర్, కస్తూర్బా గాంధి విద్యాలయం ప్రిన్సిపాల్ సైదా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అమృతమ్మ, ఐకెపి ఎపిఎం సైదులు, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, తహసిల్దార్, ఎంపిడిఓ, పోలీసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పెనిమిళ్ల, వెల్టూరు, కంసాన్‌పల్లి హైస్కూళ్ల విద్యార్థులు భారీ ఫ్రీడం ర్యాలీ నిర్వహించారు.

భారీగా పోలీసుల కవాతు: మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఎస్సై శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు జాతీయ జెండాలతో బైకులపై ర్యాలీ, కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సైతో పాటు హెడ్ కానిస్టేబుల్ పాండయ్య, వెంకోజీ, కానిస్టేబుల్ వెంకటేష్, రవి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల,ఆగస్టు 13, ప్రభాతవార్త: మండల పరిదిలోని వివిద గ్రామాలలోని ప్రతి ఒక్కరు తమ ఇండ్లపై జాతీయ పతాకం ఏర్పాటు చేసి దేశ సమగ్రతను చాటాలని ఎంపిపి నాగార్జున్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకలలో బాగంగా శనివారం మండల కేంద్రంలో ర్యాలీని ప్రారంభించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో బాగంగా మండల కేంద్రంతో పాటు వివిద గ్రామాలలో ర్యాలీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

దేవరకద్ర రూరల్,ఆగస్టు 13 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలో శనివారం స్వాతంత్ర్య భారత 75వ వజ్రోత్సవ సంబరాలను ఘన ంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఈ సంబురాలు అంబరాన్నంటాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు అందరూ కలసి సమిష్టిగా ఈ సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్ర మండలం కౌకుంట్లలో వజ్రోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలను చేతపట్టుకొని విధ్యార్థులు, ప్రజాప్రతినిధులు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,సర్పంచ్ స్వప్నకిషన్‌రావు,వైస్ యంపీపీ సుజాత,యంపీటీసీ కిష్టన్న, మాజీ యంపీపీ గోపాల్,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్‌హఖ్,మాధురిలతో పాటు నాయకులు కిషన్‌రావు,తుమ్మల శేఖర్‌రెడ్డి,ఉపాధ్యాయులు,యువకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇస్రంపల్లిలో సర్పంచ్ శివరాజ్,జీన్గరాలలో సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, చౌదర్‌పల్లిలో సర్పంచ్ యుగేందర్‌రెడ్డి,రాజోళిలో సర్పంచ్ కృష్ణవేణి రామకృష్ణ, హాజిలాపూర్‌లో సర్పంచ్ బుచ్చిరెడ్డి,వెంకటాయపల్లిలో సర్పంచ్ సక్కరి అంజనేయులుల అధ్వర్యంలోఈ సంబరాలర్యాలిలను నిర్వహించారు.అలాగే మండలంలోని ఆయా గ్రామాలలో కూడ ఈ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

ఉట్టిపడుతున్న భక్తిభావం: దేవరకద్ర మండలంలో గత కొన్ని రోజులుగా ప్రతి రోజు స్వాతంత్ర్య భారత 75వ వజ్రోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీంతో ఆయా గ్రామాలలో దేశభక్తి భావం ఉట్టిపడుతుంది. ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలో స్వాతంత్ర్యభారత 75వ వజ్రోత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. విధ్యార్థులతో కలసి ఉపాధ్యాయులు, అధికారులు.ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున జాతీయ స్ఫూర్తిని పెంచేలా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. త్రివర్ణపతాక ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాలు కట్టేకార్యక్రమం ఊపందుకొంది. పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాలను రంగురంగుల విధుత్ బల్బులతో అలంకరించారు. ఈ నెల 16వరకు ఈ వజ్రోత్సవ సంబరాలు జరుగనున్నాయి.

16న సామూహిక జాతీయ గీతాలాపనకు ఏర్పాట్లు: స్వాతంత్ర్య భారత 75వ వజ్రోత్సవ సంబరాల సందర్భంగా దేవరకద్ర మండలంలో అ నెల16న సామూహిక జాతీయ గీతాలాపనకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రోజు ఉదయం 11:30లకుఈకార్యక్రమాన్నిఅన్నిమండలంలోనిఅన్నిగ్రామాలలో చేపట్టనున్నారు.

శ్రీరంగాపురం,ఆగస్టు13 ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని తాటిపాముల, నాగసానిపల్లి, జానంపేట, వెంకటాపురం, కంబళాపూరం గ్రామాలలో అంబరాన్నింటిన భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ సంబరాలు. భారత స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని చాటిన ఫ్రీడమ్ ర్యాలీ. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వాతంత్ర్య వజ్రోత్సవ ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం 9.30 గంటలకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రాథమికోన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల, శ్రీరంగాపూర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఫ్రీడమ్ ర్యాలీ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, ప్రజా ప్రతి నిదులు, గ్రామ యువకులు, గ్రామస్తులు వాడలో స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని రగిలించేలా విద్యార్థులు నినాదాలతో జాతీయ నాయకులకు జేజేలు పలుకుతూ వందలాది మందితో విజయవంతంగా ర్యాలీ కొనసాగింది.అనంతరం పాఠశాల విద్యార్థులు భారతవానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి అవుతున్నందున 75 ఆకారంలో కూర్చొని భారతవానికి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం పాఠశాలలో సామూహిక రక్షాబంధన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఫ్రీడం ర్యాలీలో ఎంపీపీ ఆర్ గాయిత్రి పృద్వీరాజ్, సర్పంచ్ వినిలారాణి కురుమయ్య, ఎంపీడీఓ ప్రసన్న కుమారి, ఎస్ఐ కేటి మల్లేష్, ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, ఎంపీటీసీ ఎల్లస్వామి, వివిధ గ్రామాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు తాటిపాముల గ్రామ సర్పంచ్ సత్యం యాదవ్, ఎంపీటీసీ పార్వతమ్మ, పెబ్బేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నవీన్ రెడ్డి, నాగసానిపల్లి సర్పంచ్ ఆంజనేయులు నాయుడు, నాయకులు నరేష్ నాయుడు,వెంకటేష్‌సాగర్,సంపత్ నాయుడు,డి.శ్రీనివాసులు,వెంకటేష్ నాయుడు, మహేష్ గౌడ్, గుంటి కృష్ణయ్య, అధికారులు ఆర్ఐ రాధాకృష్ణ, ఎంపీఓ రాజు, పంచాయితీ రాజ్ హెచ్ఓడీ కిషన్ రావు, పంచాయితీ కార్యదర్శి సహదేవుడు,శివకుమార్,మహిళా సంఘాల మహిళలు, గ్రామస్తులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశాకార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీరంగనాథ స్వామి ఆలయంలో: మండల కేంద్రంలో శ్రీరంగనాథ స్వామి దేవాలయం ధర్మాదాయ శాఖ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ, ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా లోని శ్రీరంగనాథస్వామి ఆలయంలో కార్యనిర్వహణ అధికారి శేఖర్ గౌడ్ సూచన మేరకు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ మహేష్, అర్చకులు విష్ణు, నారాయణ, కన్నయ్య స్వామి, కిట్టు స్వామి, సురేష్ ఆచార్యులు, గోవిందాచార్యులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటుదాం: బీజేపీ జిల్లా అధికార ప్రతినిది సంతోష్ కుమార్.

వనపర్తి టౌన్,ఆగస్టు 13 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటి ప్రస్తుత తరానికి అందిచాల్సిన గురుతర బాధ్యత మనందరి పై ఉందని బీజేపీ జిల్లా అదికార ప్రతినిధి సంతోష్ కుమార్ అన్నారు. ఆజాది కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్‌ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా ఆయన తన ఇంటిపై జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల పోరాటం, వారి త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం అభించిందని అన్నారు. స్వతంత్ర్య సమరయోధులు ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చారని అన్నారు. ప్రతి ఒక్కరు దేశ భక్తితో ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగరవేసి దేశ సమైక్యతను ప్రపంచానికి చాటే బృహత్తర కార్యానికి మూలమైన ప్రధాని నరేంద్రమోదీ కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

వీపనగండ్ల,ఆగస్టు 13 ప్రభాతవార్త: 75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా వీపనగండ్ల మండల కేంద్రంలో వివిధ పాఠశాలలు, జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు పోలీసు బృందం, ఎంపీడీఓ బృందం, ఎంఆర్ఓ, ఆరోగ్య కేంద్రానికి సంబంధించినటువంటి ఉద్యోగస్తులు అంతా కూడా స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా శనివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు, గ్రామస్తులకు స్వాతంత్ర్య జాతీయోధ్యమ అంశాలను గురించి మండల ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి, ఎంపీడీఓ కతలప్ప, ఎస్ఐ రామన్ గౌడ్, ఎంఆర్ఓ పాండు నాయక్, వీపనగండ్ల సర్పంచ్ వంగూరి నరసింహారెడ్డి తదితరఅధికారులు పాల్గొని మాట్లాడారు 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా జాతీయ ఉద్యమ నాయకులను గూర్చి మనం ఒకసారి స్మరించుకోవాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. అల్లూరి సీతారామారాజు, గాంధీజీ, భగత్ సింగ్ తదితర నాయకులు 200 సంవత్సరాలు మన భారతదేశాన్ని పరిపాలించిన తెల్ల దొరలను పాలద్రోలడానికి ఎంతో కృషి చేశారని వారి ప్రాణలనే పణంగా పెట్టి బ్రిటీష్ వారిపై పోరాటం చేసి మనకు స్వాతంత్ర్యం తీసుకువచ్చారని అన్నారు. మన జాతీయ జెండాకు ఎంతో గొప్ప చరిత్ర ఉందని దాని ఈ తరం మరవకూడదని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వం వజ్రోత్సవాలు నిర్వహించి స్వాతంత్ర్యం యొక్క గొప్ప తనాన్ని దేశ ప్రజలందరికి తెలియజేస్తుందని అందులో భాగంగానే మండలంలో కూడా వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీపనగండ్ల మండల కోఆప్షన్ నెంబర్ జడ్‌పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, తదితరులు పెద్దఎత్తున్న పాల్గొన్నారు.

ఉట్కూర్, ఆగస్టు 13 ప్రభాతవార్త: స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఉట్కూర్ మండల కేంద్రంలోని నిడుగుర్తి పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, యువకులు గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల దగ్గర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు బెలూన్లు ఎగురవేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ యశోదమ్మ, ఎంపిటిసి రాఘవరెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ నరసింహులు,గ్రామయువకులు,పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

కెటిదొడ్డి, ఆగస్టు 13 ప్రభాతవార్త: కాలూరు, తిమ్మనదొడ్డి మండల కేంద్రంలో శనివారం స్వతంత్ర భారత 75వ వజ్రోత్సవాల్లో భాగంగా విద్యార్థులు, వార్డు మెంబర్లతో కలిసి త్రివర్ణ పతాకాలతో 30 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కెటిదొడ్డి మండల ఎంపిడిఓ అబ్దుల్ సయ్యద్‌ఖాన్ ప్రారంభించారు. డా.అంబేద్కర్ ప్రజా వైద్యశాల నుండి 30 బైక్‌లతో కెటిదొడ్డి గ్రామ పంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కెటిదొడ్డి మండల అధ్యక్షుడు ఉరుకుందు, గ్రామ సర్పంచ్ పావని వీరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రంగన్న, రైతుసమన్వయ సమితిఅధ్యక్షుడు హనుమంతు, యుగంధర్, ఎఎస్సై జిక్కి బాబు,జ్యోతికాంత్,పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలను పంపిణీ చేసిన సర్పంచ్: మండల పరిధిలోని చింతలకుంట గ్రామంలో గ్రామసర్పంచ్ సువర్ణమ్మ ఆధ్వర్యంలో భారత స్వతంత్ర 75వ వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా శనివారం గ్రామంలో త్రివర్ణ పతాకం ఎగురవేయాలని గడప గడపకు జాతీయ జెండాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ భారత స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగస్వాములు కావాలని కోరారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులు అడుగు జాడల్లో నడుద్దామని అన్నారు. భారత స్వతంత్ర ఉద్యమంలో జరిగిన ముఖ్య ఘట్టాలను, ప్రాణ త్యాగాలను గురించి గ్రామ ప్రజలకు తెలియజేస్తూ గ్రామంలోని పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగస్టీన్, ఉపసర్పంచ్ లక్ష్మమ్మ, ఎంపిటిసి గోవింద్‌రెడ్డి,సింగిల్‌విండో డైరెక్టర్ రవికుమార్‌శెట్టి, ఉపాధ్యాయులు, గ్రామ విఆర్ఎలు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

గట్టు, ఆగస్టు 13 ప్రభాతవార్త: భారత స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం విద్యార్థినీ, విద్యార్థులతో గట్టు గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. దేశ నాయకుల సేవలను స్మరిస్తూ స్లోగన్స్ ఇస్తూ గట్టు నడిబజారులోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ఎంపిపి జె. విజయ్‌కుమార్, సర్పంచ్ ధనలక్ష్మి, ఎంపిడిఓ చెన్నయ్య, ఎస్సై పవన్‌కుమార్‌లు హాజరయ్యారు. అనంతరం మహాత్మాగాంధి విగ్రహానికి పలూమాల వేసి నివాళులర్పించి మూడు రంగుల బెలూన్లను గాలిలోకి వదిలారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత వజ్రోత్సవ కార్యక్రమం మనదేశంలో మహాత్మాగాంధి ఆశలను స్మరిస్తూ వారి సేవలు అడుగుజాడల్లో మనమందరం నడవాలని అప్పుడు వారి ఆత్మకు శాంతి కలుగుతుందని ఎంపిపి అన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ వజ్రోత్స వాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని కోరారు. కార్ యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ ఇమామ్ సాబ్, పంచాయతీ కార్యదర్శి కురుమయ్య, ఆర్ఐ నాగిరెడ్డి, ఎంపిటిసి మహేశ్వరి రాము, కె. చంద్రశేఖర్, దేవన్న, ఇందువాసి రవి, భీమ్‌రెడ్డి, అంగన్‌వాడి టీచర్లు, పోలీస్ బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ధరూర్, ఆగస్టు 13 ప్రభాతవార్త : 75 ఏళ్ల స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా యాత్ర ప్రచారంలో భాగంగా ధరూర్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ధరూర్ మండల కేంద్రంలో జాతీయ పతాకాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్పీటిసి పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులతో జాతీయ జెండాలతో ఈ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని యువత ఆధ్వర్యంలో జాతీయ పతాకాలతో బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మక్తల్, ఆగస్టు13 ప్రభాతవార్త: భారత స్వతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకుని మక్తల్ మండలం మంతన్‌గోడు గ్రామంలో శనివారం ఉదయం జాతీయ పతాకాలు చేతపట్టుకుని ఫ్రీడం రన్ నిర్వహించారు. భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ గ్రామ పురవీధుల గుండా డా.బిఆర్ అంబేద్కర్ కూడలి వరకు మువ్వన్నెల జెండాతో ర్యాలీ నిర్వహించి మూడు రంగుల బెలూన్లను ఎగురవేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్ హాజరయ్యారు. ర్యాలీలో గ్రామ సర్పంచ్ దాసరి మాదేవమ్మ, గ్రామ ఎంపిటిసి సుమిత్ర, ఉపసర్పంచ్ కృష్ణయ్యగౌడ్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, అంగన్‌వాడి టీచర్లు, గ్రామపెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్దకల్, ఆగస్టు 13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశానుసారం గద్వాలఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సూచన మేరకు మల్దకల్ స్థానిక ఎస్సై, ప్రజాప్రతినిధులు స్వతంత్ర భారత 75వ వజ్రోత్సవాలను పురస్కరించుకుని మల్దకల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి గాంధీజీ విగ్రహం,అంబేద్కర్ విగ్రహం,చర్చి, కమాన్, బస్టాండ్ వరకు పాదయాత్ర నిర్వహించి అనంతరం మూడు రంగుల బెలూన్లను ఎగురవేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాకోబు, ఎంపిపి రాజారెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ కె.విష్ణు, మండలపార్టీ అధ్యక్షుడు వెంకటన్న, సర్పంచ్‌లసంఘం అధ్యక్షుడువెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి గోపాల్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ హైదర్‌సాబ్, సూపరింటెండెంట్ పెద్ద నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్యప్రకాష్‌రెడ్డి, సర్పంచ్‌లు శివరాంరెడ్డి,పురుషోత్తంరెడ్డి, ప్రతాప్, డైనమిక్ లీడర్ పెద్దపల్లి అజయ్, మాజీ కో ఆప్షన్ మహబూబ్ అలీ,తెరాస పార్టీ సీనియర్ నాయకులు సీతారాంరెడ్డి, తూము కృష్ణారెడ్డి, ప్రభాకర్, తిమ్మరాజు, నాగర్‌దొడ్డి మహేష్, కర్ణాకర్, మహేష్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం,ఆగస్టు 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రంలో శనివారం స్వతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా గ్రామ పంచాయితీ కార్యాలయాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహించారు. మహనీయులైన జాతీయ నాయకులను స్మరిస్తూ భారత్ మాతాకీ జై అనే నినాదాలు ఊరువాడ ఏకమయ్యేలా నినదించారు. గ్రామాల్లో పురవీధుల్లో తిరుగుతూ ఆట పాటలతో ఆనందోత్సవాల నడుమ ర్యాలీలు అట్టహాసంగా నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో జాతీయ పథాకాలు చేతబట్టి వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మహిళలు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణా నాయక్, జడ్పీటీసీ సామ్యానాయక్, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎస్ఐ వెంకటేష్ గౌడ్, సర్పంచులు వెంకటరమణ, పీనా నాయక్, నిర్మల, సుదర్శనాచారి, శేషయ్య, మోహన్, జి.సతీష్, పద్మశ్రీ బాలిశ్వర్‌రెడ్డి, ఆంజనేయులు గౌడ్, ఎంఈఓ ఉషారాణి, ఏటీఎం నాగమణి, ఎంపీటీసీలు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట,ఆగస్టు13 ప్రభాతవార్త: స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల వేడుకలను పురస్కరించుకొని శనివారం ఎస్ఐ నవీద్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వమించారు. మండల కేంద్రంలోని తెలుగు తల్లి విగ్రహం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులతో పాటు మహిళా సంఘాలు, యువకులు, గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం పాఠశాల మైదానంలో వజ్రోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, రైతు బంధు మండల అధ్యక్షుడు తిరుపతయ్య యాదవ్, మండల కోఆప్షన్ సభ్యుడు మతిన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోదండం, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

రేవల్లి,ఆగస్టు 13 ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చెన్నారం, నాగాపూర్ గ్రామ పంచాయితీ ఆ

దేశం గర్వించే క్రీడాకారులుగా ఎదగాలి

- క్రీడలతో ఉజ్వల భవిష్యత్: మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు

కల్వకుర్తి, ఆగస్టు 13, ప్రభాతవార్త: క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ, క్రమశిక్షణ, అంకితభావం సాధన చేసి క్రీడల్లో రాణించి దేశం గర్వించే క్రీడాకారులుగా ఎదగాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో 8వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, పీఎసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, కౌన్సిలర్ తాహేర్‌అలీ, ఎంఈఓ బాసునాయక్‌లు పాల్గొని మాట్లాడారు. ప్రతి క్రీడాకారుడు చిన్నతనం నుంచే క్రీడా స్ఫూర్తితో ఆటల్లో రాణించాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇటీవల నిర్వహించిన కామన్వెల్త్ క్రీడల్లో తెలంగాణ క్రీడాకారులు రాష్ట్ర పేరును ప్రపంచ చరిత్రలో నిలిపారని, రాష్ట్ర స్థాయిలో ఖ్యాతి నిలబెట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ స్వాములు మాట్లాడుతూ ఈ నెల 24,25వ తేదీల్లో మెదక్ జిల్లాలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్ 14,16,18,20 బాల బాలికల విభాగాల్లో పోటీల్లో ఎంపికలకు జిల్లా నలుమూలల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఇటీవల బర్మింగ్ హామ్‌లో నిర్వహించిన కామన్వెల్త్ క్రీడల్లో 72 దేశాలు పాల్గొన్న ఈ పోటీల్లో ఇండియా 4వ స్థానంలో నిలిచిందని, ఈ విధంగా క్రీడల్లో దేశం పురోగతి సాధిస్తుందని, కావున క్రీడలను తమ దైనందిన జీవితాల్లో భాగం చేసుకోవాలని, తద్వారా దేశ కీర్తి ప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ బాసునాయక్, కళాశాల ప్రిన్సిపల్ సరిత, స్వీరోస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ నాగేష్, రాష్ట్ర నాయకులు రామస్వామి, భీముడు, మల్లేష్, జహీర్, తురాబ్, పరుశురాం, విజయ్, భిక్షపతి, పీఈటీలు రాజేంద్రప్రసాద్, రాధ, అంజి, వీణ, సింధు తదితరులు ఉన్నారు.

అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం

గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలి

గాంధీ ట్రస్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

జడ్చర్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త: జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని గాంధి ట్రస్టు ఆవరణలో మహాత్మాగాంధి విగ్రహాన్ని అధికారికంగా ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ట్రస్టు భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడంలో భాగంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గత సంవత్సరం గాంధి విగ్రహాన్ని గాంధి ట్రస్టు ఆవరణలో ఏర్పాటు చేసేందుకు తీసుకురావడం జరిగిందని, స్థానికంగా ఉన్న అధికార పార్టీ నాయకులు, ట్రస్టు కమిటి సభ్యులు కలిసి విగ్రహ ఏర్పాటుకు ఆటంకం కలిగించారని గుర్తు చేశారు. అప్పటినుంచి గాంధి విగ్రహాన్ని కంపౌండ్ వాల్‌లో పెట్టి విగ్రహాన్ని అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆజాది కా అమృత్ వారోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని అధికారికంగా గాంధి ట్రస్టు ఆవరణలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అనిల్‌కుమార్, తెలుగు సత్తయ్య, భాగి కృష్ణయ్య, అయ్యన్న, నడిమింటి శ్రీనివాసులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మంత్రికి ధన్యవాదాలు

మంత్రి నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న బూడిదపాడు గొల్ల ఆడం బాలయ్య

పెబ్బేరు,ఆగష్టు 13 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన గొల్ల అడం బాలయ్య మంత్రి నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో గ్రామానికి పల్లెనిద్ర కార్యక్రమానికి వచ్చిన సందర్భంలో ఆ గ్రామానికి చెందిన గొల్ల ఆడం బాలయ్య కు రెండు కాళ్లకు చర్మ వ్యాధితో బాధపడుతూ చావు బ్రతుకుల మధ్యలో ఉన్న సమయంలో వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దగ్గరకు వచ్చి ఆయన దీన పరిస్థితిని చెప్పిన వెంటనే మానత్వంతో స్పందించారు. రూ.50 వేల ఆర్థిక సాయం చేసి అతనికి వైద్యం చేయించమని మండల జడ్పీటీసీ పద్మా వెంకటేష్ కి చెప్పడం జరిగింది. వెంటనే హైదరాబాద్ హాసికపటల్ కు తీసుకెళ్లి వైద్యం చేయించారు. ప్రస్తుతం మామూలు స్థితికి వచ్చి శనివారం పెబ్బేరు కు వచ్చి మంత్రి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అగ్నిపథ్‌ను ఉపసంహరించుకోవాలి

మహబూబ్‌నగర్ టౌన్, ఆగష్టు 13, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నిపత్‌ను ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ.రాములు డిమాండ్ చేశారు. అగ్ని పత్‌ను ఉపసంహరించుకోవాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సీడబ్ల్యూసీ గోదాం ఎదురుగా నిర్వహించిన నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మిలిటరీలో 4 ఏండ్ల కాంట్రాక్టు పద్ధతిన నియామకాలు చేపట్టడం దేశభద్రతకు విఘాతం కల్గించడమేనని ఆరోపించారు.యువత ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వంవ్యవహరిస్తుందని విమర్శించారు.దేశభద్రతను దృష్టిలో ఉంచుకుని పర్మినెంట్ పద్ధతిలో సైనికులను నియమించుకోవాలని,కార్మిక చట్టాల సవరణ విరమించు కోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం మాను కోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.కురుమూర్తి, ఆయా సంఘాల నాయకులు కుమ్మరి కృష్ణయ్య, ఆంజ నేయులు,శంకర్, ధర్మ నాయక్,కృష్ణ,రాములు పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

విద్యార్థులకు యూనిఫార్మ్స్ అందిస్తున్న దృశ్యం

ఖిల్లాఘనపుర,ఆగష్టు 13 ప్రభాతవార్త: విద్యార్థుల్లో సమానత్వాన్ని నెలకొల్పే విధంగా పాఠశాలలో ఏకరూప దుస్తుల విషయంలో విద్యార్థులు పరిశుభ్రతను పాటించి, ఆరోగ్యంగా ఉండాలని మండల విద్యాధికారిని ఉషారాణి సూచించారు. మండలంలోని అప్పారెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన పాఠశాల యూనిఫారం పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పలు సామాగ్రిని సమకూర్చిన దాతలను ఆమె అభినందించారు. అంతకుముందు ఉదయం స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా గ్రామ వీధుల్లో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ప్లకార్డులు, బెలూన్లు, జాతీయ పతాకాలను చేతపట్టి నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు టై, బెల్టులు బహుకరించిన దాతలు సత్యం గౌడ్, ఎస్ఐ లక్ష్మణ్, ఇతర సామాగ్రి సదుపాయాలను సమకూర్చిన కృష్ణయ్య, మాధవ గౌడ్, కృష్ణయ్య, కేశన్న, తనతల్లి రామలింగమ్మ లకు మృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణవేణి, హైస్కూల్ హెచ్ఎం సూర్య సంజీవ్, ఎస్ఎంసీ చైర్మెన్లు అలివేల, శిరిష, మల్లేష్, గ్రామ పెద్దలు కృష్ణయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

పాన్‌గల్,ఆగష్టు 13 ప్రభాత వార్త: రాకీ పౌర్ణమి అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లిన సందర్భంగా కార్యా లయ సీనియర్ అసిస్టెంట్ వరమ్మ, జూనియర్ అసిస్టెంట్ స్వప్నా లు జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ రామ్‌మహేశ్వర్ రెడ్డి లతో పాటు పలు పురు అధికారులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈఓ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పాన్‌గల్ మండలం తో 25 సంవత్సరాలు అనుబంధం ఉందని 1998లో తాను పాన్‌గల్ ఎస్ఐ గా సంవత్సరాల కాలం పాటు చేసిన పని చేసిన సందర్భాన్ని సీఈఓ గుర్తు చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలు నిర్వహి స్తోందని, వజ్రోత్సవాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, ఎస్ఐ నాగన్న, పాన్‌గల్ సర్పంచ్ సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంఈఓలక్ష్మణ్ నాయక్, ఎంపీఓ రఘురాం ,తెరాసఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడుచంద్రశేఖర్‌నాయక్‌లు పాల్గొన్నారు.

20వ రోజు కొనసాగిన విఆర్ఎల నిరవధిక సమ్మె

మాట్లాడుతున్న ఎంపిటిసి తిరుపతిరెడ్డి

ఇటిక్యాల, ఆగస్టు 13 ప్రభాతవార్త: రెవెన్యూ శాఖలో పని చేస్తున్న గ్రామ విఆర్ఎలకు ప్రభుత్వం పేస్కేల్ జీతం అమలు చేయాలని వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని విఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జడ్పీటిసి హనుమంతురెడ్డి, తహసిల్దార్ సుబ్రహ్మణ్యం సమ్మెను సందర్శించారు. అదేవిధంగా సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐలు సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్‌లు సమ్మెలో కూర్చుని సంఘీభావం తెలిపారు. అదే విదంగా ఎంపిటిసి తిరుపతిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు యుగందర్‌రెడ్డి, వీరన్నలు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. విఆర్ఎల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోతామని విఆర్ఎలకు వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల విఆర్ఎలు పాల్గొన్నారు.

కోయిల్‌సాగర్‌లో నిలకడగా నీటిమట్టం

దేవరకద్ర రూరల్,ఆగస్టు 13 ప్రభాతవార్త: జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం నిలకడగా ఉంది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం శనివారం సాయంత్రం నాటికి 30.2 ఫీట్లకు తగ్గింది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలో వర్షాలు తగ్గడంతో ప్రాజెక్టులోకి వచ్చి చేరే అంకిళ్ళ,కోయిలకొండ వాగుల ఉధృతి బాగా తగ్గింది. దీంతో ప్రాజెక్టులో నీటి స్థోమత పెరగడం లేదు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరడంతో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టులో కనుచూపు మేర నీరే కనిపిస్తుంది. ప్రాజెక్టులోకి పెద్ద మొత్తంలో నీరు వచ్చి చేరుతుందని తెలుసుకొన్న పర్యాటకులు ప్రాజెక్టునుచూడటానికి అధికసంఖ్యలో కోయిల్‌సాగర్‌ను చూడటానికి తరలివస్తున్నారు.

5వ రోజు స్వతంత్ర గౌరవ పాదయాత్ర

పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మల్దకల్, ఆగస్టు13 ప్రభాతవార్త: ఏఐసిసి ఆదేశాల మేరకు టిపిసిసి ఉపాధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వతంత్ర గౌరవ పాదయాత్ర 5వ రోజు మల్దకల్ ఎద్దుల గూడెం మీదుగా ఎల్కూర్‌కు చేరుకుని నాయకులు వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ పాదయాత్రలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, మల్దకల్ మండల అధ్యక్షులు నల్లరెడ్డి, గట్టు మండల అధ్యక్షులుగౌస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్‌జమాల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దినేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా సేవాదళ్ జనరల్ సెక్రెటరీ శివరాజ్, గద్వాల మండల నాయకులు రఘు నాయుడు,అలెగ్జాండర్, కోటేశ్వర్‌గౌడ్, రంజిత్, రఫి, ప్రసాద్, వెంకటేష్ నాయక్, మురళి, గౌస్, ప్రసాద్, రాము, వీరేష్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తిమ్మప్పస్వామి దేవాలయంలో హరికథ కాలక్షేపం

మల్దకల్, ఆగస్టు13 ప్రభాతవార్త: మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా శ్రీనివాస కళ్యాణం హరికథా కాలక్షేపాన్ని నిర్వహించారు. 75వ భారత స్వత ంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ రూపాలలో స్వతంత్ర వేడుకలు జరుగుతుండగా దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం హరికథా కాలక్షేపం నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డిల ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు నిర్వహించారు. హార్మోనియం వై. రాములు, మృదంగం దండాలయ్యలు సహకారం అందించగా ఆంజనేయులు భాగవతార్ ఆధ్వర్యంలో హరికథా కాలక్షేపం వీనుల విందుగా జరిగింది. దేవాలయానికి వచ్చిన భక్తులకు తాటికుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్‌రెడ్డి అన్నదానం చేశారు.

తిమ్మప్పస్వామికి వెండి గొడుగులు వితరణ

స్వామివారికి సమర్పించిన వెండి గొడుగులు

మల్దకల్, ఆగస్టు 13 ప్రభాతవార్త: మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామికి పలువురు భక్తులు సేవా కైంకర్యాలు అందజేస్తున్నారు. శనివారం రాజో లి మండలం పచ్చర్ల గ్రామానికి చెందిన పి. లక్ష్మిదేవి తిమ్మారెడ్డి దంపతులు 927 గ్రాముల వెండితో తయారు చేసిన గొడుగును స్వామివారికి బహూకరించారు. అలాగే కర్నూలు జిల్లా ఉల్చాల గ్రామానికి చెందిన గంగమ్మ లక్ష్మన్న దంపతులు 160 గ్రాములవెండి గొడుగును స్వామి వారికి అందజేయగా అర్చకులు పూజలు నిర్వహించి దాతలను ఘనంగా సన్మా నించారు.

కాంగ్రెస్ విజయం ఖాయం

ఉట్కూర్, ఆగస్టు 13 ప్రభాత వార్త: మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన పాదయాత్రలో భాగంగా ఉట్కూర్ మండలం అమీన్పూర్ గ్రామం నుండి వల్లంపల్లి గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర పాలనకు గండి తప్పదని ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని అన్నారు. మండలంలోని అమీన్పూర్, ఓబులా పురం, పగిడిమర్రి, వల్లంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ జెండా చేతపట్టుకుని పాదయాత్ర చేపట్టి రైతన్న సమస్యలను తెలుసుకున్నారు. పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభి మానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తజనసందోహంతో పులకించిన మన్యంకొండ

-శ్రావణ మూడో శనివారం వల్ల జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు
-వ్రతాలు చేసి మొక్కులు తీర్చుకొన్న భక్తులు

దేవరకద్ర రూరల్,ఆగస్టు13 ప్రభాతవార్త: జిల్లాలోని మన్యకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం శనివారం భక్తజనసందోహంతో పులకించి పోయింది. శ్రావణమాసం సందర్భంగా విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రావణమాసం మూడవ సందర్భంగా భక్తులు మన్యంకొండకు అదికసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానం ముందున్న కోనేరులో పుణ్యస్నానాలు అచరించి స్వామివారి దర్శనానికి బారులు తీరారు. అలాగే దేవస్థానం అనుబంద దేవాలయమైన శివాలయం,దిగువ కొండ వద్దనున్న శ్రీ అలివేలు మంగతాయారు దేవస్తానంలో కూడ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహ్మస్వామి దేవస్థానంలో కూడ భక్తులు పూజలు నిర్వహించారు. విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని కొంత మంది భక్తులు వ్రతాలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకొన్నారు.జిల్లా నలుమూలల నుండి భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో మన్యంకొండ భక్తులతో పులకించి పోయింది. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.వివిధ రకరకాల పూలు, అభరణాలతో స్వామి వారికి అలంకరించారు.దీంతో అలంకరణలో స్వామి వారు భక్తకోటికి దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్తానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రాయకృష్ణ,ఈఓపురేందర్ కుమార్, ప్రధానపూజారులురాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం: విశేష మాసాన్ని పురస్కరించుకొని మన్యంకొండలో స్వామివారి సన్నిధిలోలక్ష్మీవెంకటేశ్వర చారిటబుల్‌ట్రస్ట్‌అధ్యక్షుడు యం.వెంకట సుబ్బయ్య అధ్వర్యంలో సేవాభారతి ద్వారా ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో దేవస్థానానికి వచ్చిన కొన్ని వేల మంది భక్తులు పాల్గొని బోజనాలు చేశారు.

కొనసాగుతున్న శాంతిహోమం: ఈ సందర్భంగా శాంతిహోమం కార్యక్రమాన్ని కూడ పురోహితులు సాంప్రదాయరీతిలో నిర్వహించారు. సెప్టెంబరు 1 వరకు దాదాపు నెల రోజుల పాటు దేవస్థానంలో ఈ పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విశేష మాసాన్ని పురస్కరించుకొని ప్రతిరోజు దేవస్థానంలో శాంతిహోమం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే బుధ,గురు, శుక్రవారాలలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించనున్నారు. ప్రతి శనివారం స్వామివారి శేషవాహనసేవ నిర్వహిస్తారు.

మన్యంకొండలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు: మన్యంకొండ శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం 75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూదన్‌కుమార్, అళహరి రామకృష్ణ,ఈఓ పురేందర్‌కుమార్,సూపరిటెండెంట్ నిత్యానందచారి, ప్రధానపూజారులు రాజేశ్,నరసింహ్మయ్యలతోపాటు పాలకమండలి సభ్యులు కిన్నెర శేఖర్,శ్రీనివాసులు, వెంకటేశ్, నిరంజనాచారి,దేవస్తానం సిబ్బంది సుదర్శన్‌గౌడ్,నారాయణరెడ్డి పాల్గొన్నారు.

మన్యంకొండలో స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

మన్యంకొండలో వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

మన్యంకొండలో జాతీయజెండాల ప్రదర్శన

మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుందాం!

● వనపర్తి జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్‌రెడ్డి

పాన్‌గల్,ఆగష్టు13 ప్రభాతవార్త: స్వాతంత్ర్య ఉద్యమంలో, ఉప్పు సత్యాగ్రహంలో ఆత్మ బలిదానాలు శాంతి యుత పోరాటాలు చేసి 200 సంవత్సరాల బ్రిటీష్ పాలన విముక్తి కల్పించి పోరాట పటిమతో భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకుందాం అని వనపర్తి జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. పాన్‌గల్ మండల కేంద్రంలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు దేశంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్ ను గుర్తించి నాటి మహనీయులు చేసిన శాంతియుత పోరాగం ద్వారా ఏర్పడిన స్వతంత్ర్య భారతదేశంలో మన మంతా నేడు జీవిస్తున్నాము అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం వజ్రోత్సవాలను నిర్వహిస్తోందని ఈ కార్యక్రమం ఏ ఒక్కరికి సొంతంకాదని ప్రతి ఒక్కరు భాగస్వాములు అయితేనే నాటి స్వాతంత్ర్య సమరయోధుల ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు. 16వ తేదీన జాతీయ గీతాలాపన కార్యక్రమం ఉంటుందని ఉందులో నేను సైతం అంటూ ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ రామ్ మహేశ్వర్‌రెడ్డి,ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి,ఎస్ఐనాగన్న, డిప్యూటీ తహసిల్దార్ చక్రపాణి,ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, పాన్‌గల్‌సర్పంచ్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రకాశంశెట్టి, జీహెచ్ఎంలు విష్ణువర్ధన్‌రెడ్డి, మంజుల వివిధ శాఖల అధికారులు సిబ్బంది యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

వజ్రోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులుల

భారత స్వాతంత్ర్య ఉద్యమ ఘనతను ప్రపంచానికి చాటాలి

● జడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, ఎంపీపీ మేఘారెడ్డి

పెద్దమందడి,ఆగష్టు 13 ప్రభాతవార్త: భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వతంత్ర్య వజ్రోత్సవా ద్విసప్తాహంలో భాగంగా పెద్దమందడి మండల కేంద్రంలో శనివారం జిల్లా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఆవరణలో భారత త్రివర్ణ జాతీయ జెండా ర్యాలీని జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, ఎంపీపీ మేఘారెడ్డి, వనపర్తి జిల్లా రైతు బంధు అధ్యక్షుడు జగదీశ్వర్, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి ప్రారంభించారు. జాతీయ జెండా చేతపట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్దమందడి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు కస్తూర్బా గాంధీ విద్యార్థులు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అప్జల్, పెద్ద మందడి ఎస్ఐ హరి ప్రసాద్, తహసిల్దార్ సంధ్య, ఆర్ఐ తిరుపతయ్య, సీని యర్ అసిస్టెంట్ రవి కుమార్,ఏపీఎం వెంకన్న, మాజీ జడ్పీటీసీ వెంకట స్వామి, స్థానిక సర్పంచ్ వెంకటస్వామి, హైస్కూల్ హెచ్ఎం ఉమాదేవి, ఉపాధ్యాయుల బృందం మనిగిళ్ల తిరుపతి రెడ్డి, వెంకటేష్, చిన్నా, రఘు వర్ధన్ రెడ్డి, కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ లక్ష్మి దేవమ్మ, చైనాపతి, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా దొడగుంటపల్లి, మనిగిళ్ల, పామిౌండ్డిపల్లి, జంగమయ్యపల్లి, బలిజపల్లి, మంగంపల్లి వివిధ గ్రామాలలో జోరుగా స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోనేరు పున: నిర్మాణ పనులకు శంకుస్థాపన

లింగాల,ఆగస్టు 13 ప్రభాతవార్త: మండల కేంద్రమైన లింగాలలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయ సమీపంలో ఎంతో విశిష్టత గల కోనేరు పున: నిర్మాణ పనులను శనివారం సర్పంచ్ కోనేటి తిరుపతయ్య భూమిపూజ చేసి పనుల ను ప్రారంభించారు. శ్రీ కోదండరామస్వామి ఆల

ఇంటింటా ఇన్నోవేటర్ 2022 విజేతలు వీరే

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 13 ప్రభాతవార్త : నూతన ఆవిష్కరణల ద్వారా సృజనాత్మకతను వెలికితీసే ఇంటింటా ఇన్నోవేటర్ 2022 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని రంగాల ప్రజల నుండి 28 ఆవిష్కరణలు అందగా రాష్ట్రస్థాయి తుది జాబితాకు అన్ని అంశాలలో మెరుగైన 9 ఆవిష్కరణలను ఎంపిక చేసినట్లు తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టిఎస్‌ఐసి) వారు ప్రకటించారని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్ని ఆవిష్కరణలతో రాష్ట్రంలో తృతీయ స్థానంలో నిలవడం జిల్లాకు గర్వకారణం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసినందుకు గాను జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్‌ను, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులును అభినందించారు. ఎంపిక కాబడిన ఇన్నోవేషన్ లేదా ఆవిష్కరణలను తేది 15.08.2022 నాడు జరిగే స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకలలో భాగంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రదర్శించాల్సి ఉంటుంది. విజేతలకు ప్రశంసా పత్రంతో అభినందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కావున ఆవిష్కర్తలు అందరు తమ ఆవిష్కరణలతో సహా హాజరు కావాలని తెలిపారు. మిగతా సమాచారం కోసం జిల్లా సైన్స్ అధికారి బి. శ్రీనివాసులు (8897155001) ను సంప్రదించాలని సూచించారు.

వైద్య విద్యలో ప్రతిభ

మూడావత్ ప్రియాంక

వెల్దండ, ఆగస్టు13, ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని పల్గుతాండకు చెందిన మూడావత్ వంధన మోతిలాల్‌నాయక్ కుమార్తె ప్రియాంక కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతోంది. ఇటీవల విశ్వవిద్యాలయం విడుదల చేసిన ఫలితాల్లో వైద్య విద్యలో ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రియాంక ఎంబీబీఎస్ చివరి సంవత్సరంలో ఉత్తమంగా రాణించడంతో తాండ వాసులతో పాటు మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు జానపద కళాకారుల ప్రదర్శన

వనపర్తి ప్రతినిధి,ఆగస్టు 13 ప్రభాతవార్త: భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఈనెల 14వ తేదీన జానపద కళాకారుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీన జానపద కళాకారుల ప్రదర్శన నూతన సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా కార్యక్రమానికి హాజరతున్నట్లు ఆమె సూచించారు. జిల్లా అధికారులు, కళాకారులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె సూచించారు.

వనపర్తిలో జాతీయ లోక్ అదాలత్

జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొన్న న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది

వనపర్తి టౌన్,ఆగస్టు 13 ప్రభాతవార్త: వనపర్తి న్యాయస్థానాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కోర్టులకు చెందిన క్రిమినల్, సివిల్, మోటార్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, బ్యాంకు ప్రిలిటిగేషన్స్ తదితర 598 కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి హుజేబ్ అహ్మద్ ఖాన్, న్యాయమూర్తులు కిరణ్ కుమార్, శ్రీకాంత్‌బాబు, రవి కుమార్, లోక్ అదాలత్ కమిటీ సభ్యులు తిరుపతయ్య గౌడ్,పుష్పలత,ఉత్తరయ్య, కృష్ణయ్య,న్యాయవాదులు, బ్యాంకు అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండండి: డీఎస్పీ

వనపర్తి క్రైం,ఆగస్టు13 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఫోటో వాట్సప్ డీపీ గా పెట్టుకొని మంత్రి నిరంజన్‌రెడ్డి మెసేజ్ చేస్తున్నట్లు 7004738261 ఫోన్ నెంబర్ నుండి వివిధ శాఖల అధికారులకు మెసేజ్‌లు రావడం జరిగిందని అట్టి మెసేజ్‌లు సైబర్ నేరగాళ్లు చేస్తున్నట్లు దృవీకరించడమైనదని డీఎస్పీ ఆనందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి మెసేజ్ లకు ఎవరూ రెస్పాండ్ కావద్దని అలాంటి వ్యక్తుల పై చట్టరిత్యా చర్యలు తీసుకోబడుతుందని పైన తెలిపిన ఫోన్ నెంబర్ నుండి అధికారులకు గాని అనాధికారులకు, ప్రజాప్రతినిదులకు, ప్రజలకు ఎటువంటి మెసేజ్‌లు వచ్చిన రియాక్ట్ కాకుండా దాన్ని బ్లాక్ చేయవలసిందిగా డీఎస్పీ సూచించారు.

మత్స్య పారిశ్రామిక కార్యవర్గం ఎన్నిక

లింగాల,ఆగస్టు 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామంలో సర్పంచ్ పర్వతాలు పర్యవేక్షణలో శనివారం నూతన మత్స్య పారిశ్రామిక సంఘం కార్యవర్గం ఎన్నుకున్నారు. గ్రామ మత్స్య పారి శ్రామిక సంఘం అధ్యక్షులుగా యాట ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా సొటమోని పర్వతాలు, కార్యదర్శిగా కోళ్ల శ్రీనివాసులు, సభ్యులుగా రామస్వామి, శాంతయ్య, పర్వతాలు, లక్ష్మయ్య, పర్వతాలు, చంద్రులను ఎన్నుకున్నారు.

మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం..!

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

వెల్దండ, ఆగస్టు 13, ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన తాండ్ర రాములు శనివారం మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ వావిళ్ల వెంకటమ్మ పరామర్శించి మృతునికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు సర్పంచ్ వెంకటమ్మ రూ.5వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సాయి, కృష్ణ, మహేష్, శ్రీను, వెంకటయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

విఆర్‌ఎల నిరవధిక సమ్మె

ఇటిక్యాల, ఆగస్టు 13 ప్రభాతవార్త: రెవెన్యూ శాఖలో పని చేస్తున్న గ్రామ విఆర్ ఎలకు ప్రభుత్వం పేస్కేల్ జీతం అమలు చేయాలని వారసత్వ ఉద్యోగాలు కల్పిం చాలని విఆర్‌ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో 20వ రోజుకు చేరు కుంది.ఈ సందర్భంగా జడ్పీటిసి హనుమంతురెడ్డి, తహసిల్దార్ సుబ్రహ్మణ్యం సమ్మెను సందర్శించారు. అదేవిధంగా సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్‌ఐలు సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్‌లు సమ్మెలో కూర్చుని సంఘీభావం తెలిపారు. విఆర్‌ఎల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోతామని విఆర్‌ఎలకు వారు హామీ ఇచ్చారు. కార్య క్రమంలో మండల విఆర్‌ఎలు పాల్గొన్నారు.

ఘనంగా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ సంబరాలు

మహనీయుల కలలను నిజం చేసే బాధ్యత ప్రతి పౌరునిది: జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

చిన్నచింతకుంట,ఆగస్టు 13 ప్రభాతవార్త: 75 ఏళ్ల స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఊరు,వాడల్లో త్రివర్ణ పతాకాలు చేతబూని భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేస్తూ గ్రామ వీధుల్లో పాఠశాల విద్యార్థులతో కలిసి ఆజాది కా అమృత్ మహోత్సవం నిర్వహించారు. చిన్నచింతకుంట మండల కేంద్రంలో జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. స్కూల్ విద్యార్థులతో కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా త్రివర్ణ జెండాను చేతబూని స్వతంత్ర సమరయోధులను స్మరిస్తూ వందేమాతరం నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహనీయులు ఎన్నో కలలు కన్నారు. వాటిని నిజం చేసే బాధ్యత భావి భారత పౌరులు విద్యార్థుల మీద ఉందని తెలిపారు. తహసిల్దార్ సువర్ణరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, గ్రామ సర్పంచ్ మోహన్‌గౌడ్, ఎస్సై వై.భాగ్యలక్ష్మి, ఎంపిఓ అనిల్‌కుమార్, జిహెచ్‌ఎం రామలింగం, కెజిబివి ఎస్.ఓ హేమలత, గ్రామ నాయకులు వజీర్‌బాబు, యాకోబు, బత్తుల బాలరాజు, రమేష్ తదితర గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్పంపల్లిలో: స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా శనివారం మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో వజ్రోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో విద్యార్థులు భారీ జాతీయ పతాకంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర సమరయోధుల వేషధారణతో విద్యార్థులు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నారు. వజ్రోత్సవాల సందర్భంగా స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న సమరయోధుల సంక్షిప్త జీవిత చరిత్రలతో కూడిన ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రధాన వక్తగా విశ్రాంత విద్యాశాఖ అధికారి గాంధి గ్లోబల్ ఫ్యామిలీ జిల్లాశాఖ కన్వీనర్ డా. ఎన్. విజయకుమార్ పాల్గొన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. రామకృష్ణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయిమమత, తెరాస నాయకులు అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు గుమ్ముడాల చక్రవర్తి, రవికుమార్, ఎల్లయ్య, సుశీల, అంగన్‌వాడి ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

లింగాల, ఆగస్టు 13 ప్రభాతవార్త: భారతదేశ 75వ వజ్రోత్సవాల సంబరాలలో భాగంగా శనివారం మండల కేంద్రమైన లింగాలలోని అంబేద్కర్ విగ్రహం ముందు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 75 ఆకృతిలో ఉండి ప్రదర్శించిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో వజ్రోత్సవ ర్యాలీలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు త్రివర్ణ పతాకాలను చేత పట్టుకుని లింగాలలోని పురవీధుల గుండా జాతీయ సమైక్యత చాటే విదంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జాతీయ నాయకులను స్మరించుకుంటూ విద్యార్థులు ఇచ్చిన నినాదాలు వాడవాడలో మారుమోగింది. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నదని అందరికి తెలియజేసే విధంగా అంబేద్కర్ విగ్రహం ముందు విద్యార్థులు 75 ఆకృతిలో ఉండి సమిష్టి తత్వాన్ని, దేశభక్తిని ప్రేరేపించే విదంగా చేసిన వివిధ రకాల విన్యాసాలు అందరికి స్ఫూర్తి నింపాయి. అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య మాట్లాడుతూ కుల,మతాలకతీతంగా పేద, ధనిక తారతమ్యం లేకుండా దేశ ప్రజలందరు జరుపుకునే పండుగ స్వాతంత్ర దినోత్సవ పండగ అని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు పరిమితమైన జాతీయ జెండా నేడు విజ్రోత్సవాల సందర్భంగా జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఆవిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన పిలుపు మేరకు ప్రతిఒక్క పౌరుడు తమ ఇంటిపై జాతీయ పతాకం ఎగురవేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మండలస్థాయి కబడ్డి పోటీలను నేటినుంచి 16 వరకు లింగాలలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన కబడ్డి, వాలీబాల్, ఖోఖో పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంపిడిఓ గీతాంజలి తెలిపారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన టుకె రన్‌లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి లింగమ్మ, సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, సింగిల్‌విండో అధ్యక్షులు హన్మంతురెడ్డి, ఎంపిడిఓ గీతాంజలి, ఎఓ నాగార్జునరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎందరో మహానుభావుల త్యాగఫలం నేడు స్వాతంత్ర్యం సిద్ధించింది: వనపర్తి జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

వనపర్తి టౌన్,ఆగస్టు 13 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో శనివారం 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్రీడం ర్యాలీ డిఎస్పీ, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీ వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితం వల్ల నేడు మనం స్వేచ్ఛాయువులు పీల్చుకుంటున్నామని ప్రతి ఒక్కరు జాతీయ నాయకులను స్మరించుకోవాలని అన్నారు. పట్టణంలో ర్యాలీని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా మాట్లాడుతూ భావితరాలకు గుర్తుండిపోయే విధంగా 75వ భారత వజ్రోత్సవాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వమిస్తున్నాయని తెలిపారు. ఈనెల 8 నుండి 22వరకు జరిగే ఉత్సవాలలో వివిధ రూపాలలో కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించాలన్నారు. 16న ఉదయం 11.30 గంటలకు సామూహికంగా ఎక్కడిక్కడే నిలబడి జాతీయ గీతాన్ని ఆలపించాలని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ మాట్లాడుతూ ఈనెల8 నుండి 22 వరకు జరుగుతున్న స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్ మాట్లాడుతూ వనపర్తి మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటికిజెండా అందజేసినట్లు తెలిపారు. ఈనెల 16న సామూహికంగా జాతీయ గీతం ఆలపించాలని అందరిని కోరారు. డీఎస్పీ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 8నుండి 22 వరకు జరిగే కార్యక్రమాల్లో పోలీసు శాఖ క్రియాశీలకంగా పిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం త్రివర్ణ రంగుల బెలూన్ లను గాల్లోకి వదిలారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, కౌన్సిలర్లు, విద్యార్థులు,కళాశాల విద్యార్థులు, యువకులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వంగూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త: భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో నిర్వహిస్తున్న వజ్రోత్సవాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సగటు మనిషికి కూడా జాతీయ జెండా విలువలను తెలిసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే శనివారం వంగూరు మండల కేంద్రంలో రాజునాయక్, ఎస్ఐ కురుమూర్తి, ఎంపీడీఓ పవన్‌కుమార్ సారథ్యంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో జాతీయ జెండాలను చేతపట్టుకొని గ్రామంలోని పురవీధుల గుండా ప్రజా ప్రతినిధులతో కలిసి అమరులను స్మరిస్తూ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న గాంధీజీ, అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి యాది చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి తెచ్చుకున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వజ్రోత్సవ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించుకోవడం సంతోషమని పేర్కొన్నారు. వజ్రోత్సవాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేసేందుకు కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీటీ భీష్మనాయక్, ఎంఈఓ శంకర్‌నాయక్, ఎపీఓ లక్ష్మయ్య, ఎపీఎం చంద్రయ్య, ఎంపీటీసీ రమేష్ గౌడ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లాలుయాదవ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్, సింగిల్‌విండో డైరెక్టర్ రాజారంగారావు, నాయకులు ఎల్లగౌడ్, జనార్ధన్, ఆయా శాఖల అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య, బాల్‌నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

మహబూబ్‌నగర్,ఆగస్టు13,ప్రభాతవార్త: అజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా హన్వాడ మండలంలో ఘనంగా శనివారం తిరంగా ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా రోడ్లన్ని విద్యార్థులు త్రివర్ణ పతకాలు చేతబూని భారత్ మాతకీ జై కొడుతూ నినాదాలు చేశారు.దీంతో రోడ్లన్ని విద్యార్థులు,జనంతో నిండుకుని జన కళ సంతరిం చుకుంది .హన్వాడలో మండల కార్యాలయం నుంచి రైతు బజార్ వరకు తహశీల్దార్ బక్క శ్రీనివాసులు అద్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల కేంద్రంలోని ప్రైవేటు,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అధికా రులు,ప్రజా ప్రతి నిధులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు,అదే విధంగా మండలంలోని సల్లోనిపల్లితో పాటుగా ప్రతి గ్రామంలో తిరంగా ర్యాలీని నిర్వహించారు.రోడ్లపైకి ఒక్కసారిగా విద్యార్థులు,ప్రజాప్రతినిధుల,అధికారులు రావడంతో రాకపోకలకు తీవ్ర అసౌకర్యం ఏర్పాడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

వెల్దండ, ఆగస్టు 13, ప్రభాతవార్త:స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలో ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం వజ్రోత్సవాల్లో భాగంగా ప్రభాతభేరిని కొనసాగించారు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై సీఐ రామకృష్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఎంపీడీఓ మోహన్‌లాల్, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు వై.విజయేందర్‌రెడ్డిలతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, యువతీ యువకులు, మహిళా సంఘాల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు మండల కేంద్రంలోని పలు పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన ప్రభాతభేరి ర్యాలీ పురవీధుల గుండా కొనసాగింది. ర్యాలీలో స్వాతంత్ర్య సమరయోధులను స్మరిస్తూ నినాదాలు చేశారు. అదే విధంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రభాతభేరి ర్యాలీ నిర్వహించారు. ప్రభాతభేరి ర్యాలీలో పీఎసీఎస్ వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, ఎంపీఓ సునిత, వైస్ ప్రిన్సిపాల్ రాధకృష్ణ, హెచ్ఎం ఆంజనేయులు, కూన శ్రీనివాసులు, నాయకులు శంకర్, యాదగిరి, వెంకటేష్, ఎర్ర శ్రీను, ప్రసాద్, నిరంజన్, దేవేందర్,అలీ, లింగం, యెన్నంశ్రీనివాస్‌రెడ్డి, వజ్రలింగం,పంచాయతీ కార్యదర్శి గిరి ఉన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

● సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయిని: రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్

బాధిత కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్,ఆగస్టు13,ప్రభాతవార్త: తీవ్ర అనారోగ్యంతో చికిత్సకు ఆర్థిక స్తోమత లేకుండా బాధపడుతూ ఆసుపత్రుల్లో ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు ఆబ్కారి శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఒకే సారి 25 మందికి సిఎం సియం సమయ నిధి రూ. 39 లక్షల చెక్కులను సంసిణి చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడారు పేదలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందన్నారు.సహాయం చేయడంలో ఏదైన రాజకీయ పార్టీకి చెందిన నాయకుడో,కార్యకర్తో చనిపోతే ఆ పార్టీ వారికి ఆండగా ఉంటారు,కుటుంబానికి తోచిన సమయం చేస్తారు.అధికారంలో ఉంటే ప్రభుత్వం తరుపున రావాల్సిన పథకాలు వెంటనే వచ్చేలా చేస్తారు. ప్రతి పక్ష పార్టీ నాయకుడు చనిపోతే అధికార పార్టీ కార్యకర్తలు అంతా ఐక్యంగా కొంతసొమ్ము పోగు చేసైన దివంగత కుటుంబానికి అండగా నిలబడిన సంఘటన మహూబ్నగర్ పట్టణ పరిధిలోని బోయపల్లిలో చోటు చేసుకుంది.వివరాలిల ఉన్నాయి.బోయపల్లికి చెందిన మురుగని కేశవులు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు.కొంత కాలం క్రింతం విద్యుత్ ప్రమాధంలో చనిపోయాడు.టీఆర్ఎస్ పార్టీ నాయకులంతా కలిసి మృతి చెందిన కుటంబ విషయం మంత్రి దృష్టికి తీసుకుని పోయి మృతుని కుటుంబానికి అండగా నిలిచారు.మృతి చెందిన కేశవులు ఆసుపత్రి ఖర్చులు రూ.2 లక్షలు కాగా అవి చెల్లించలేని కుటుంబానికి సిఎం సహాయ నిధి ద్వారా అందిచేలా చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.దీంతో పాటుగా టీఆర్ నాయకులంత చందాలు వేసుకుని రూ.2.68 లక్షల సమయం చేశారు. సుమారు ఆ కుటుంబానికి రూ. 10 లక్షల వరకు సమయం అందేలా టీఆర్ఎస్ నాయకులు చేయటం పట్ల మంత్రి వారిని అభినంధించారు.ఈ సహాయం అందరికి అదర్శమని మంత్రి అన్నారు.పార్టీలకు అతీతంగా ఓ కుటుంబానికి అండగా నిలవాలని పిలుపు నిచ్చారు.ఈ కర్యాక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మనన రాజేశ్వర్‌గౌడ్,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పత్తి వెంకటరాములు,బోయపల్లి టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి

గోపాల్‌పేట,ఆగస్టు13 ప్రభాతవార్త: ఆజాద్ అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవం సందర్భంగా శనివారం ఏఐసీసీ సెక్రటరీ మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి గోపాల్‌పేట మండలం బుద్దారం గ్రామం నుండి రేవల్లి గ్రామాలకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పొల్కెపాడు గ్రామంలో మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకుందని స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ నాయకులు చేసిన సేవల గురించి ఆయన కొనియాడారు. దాదాపు 200 ఏళ్ల పాటు ఇంగ్లీష్ పాలన నుంచి విముక్తి కలిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్, నాయకులు సుధాకర్ గౌడ్, కొంకి వెంకటేష్; శివన్న, రేవల్లి మండల అధ్యక్షుడు పర్వతాలు, సురేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి చిన్నారెడ్డి